# కమీషనర్, పాఠశాల విద్య వారి మీటింగ్ వివరాలు

## విసిట్స్ & ఇన్స్పెక్షన్స్ :

ఈ నెల వచ్చే వారం నుండి కమీషనర్ మరియు సెక్రటరీ గారి విసిట్స్ అన్ని జిల్లా లలో ఉంటాయి . దీనికి సంబంధించి విసిట్స్ & ఇన్స్పెక్షన్స్ ఫార్మేట్ ముందుగానే కమీషనర్ గారు ఇస్తారు . దానిలోని అంశాలను మాత్రమే కమీషనర్ మరియు సెక్రటరీ గారు వారి సందర్శనా సమయం లో పరిశీలిస్తారు . ఆకస్మిక తనికీలు ఉండవు. ముందుగా చెప్పే వస్తారు .

## **Adverse న్యూస్ :**

పత్రిక లలో వచ్చే Adverse న్యూస్ కు సంబంధించి వెంటనే స్కూల్ ను సంబదిత మండల విద్యాశాకాదికారి సందర్శించి సమగ్ర నివేదికను అదే రోజు ఇవ్వాలి. ఎదైనా ఇష్యూ జరిగినపుడు ప్రెస్ కంటే ముందుగా జిల్లా విద్యాశాఖాధికారి , కమీషనర్ లకు తెలిజేయాలి . దీనికి సంబంధించి పత్రికా ఖండన స్టాండర్డ్ ఫార్మేట్ కమీషనర్ గారు ఇస్తారు దానిని ఎడిట్ చేసి పత్రికా ఖండన ను ఇవ్వాలి

## **లెస్సన్ ప్లాన్ :**

అందరు ఉపాధ్యాయుల దగ్గర తప్పని సరిగా లెస్సన్ ప్లాన్ లు ఉండాలి . దానిపై తప్పనిసరిగా ప్రదానోపాధ్యాయుని సంతకం ఉండాలి వచ్చే సంవత్సరం అన్ని lesson plans సాఫ్ట్ కాపీలు ఇస్తారు .

## **ఉపాధ్యాయుల సర్దుబాటు :**

వర్క్ అడ్జస్ట్మెంట్ అంతా ఆన్లైన్ లోనే చేస్తారు . మొదట అదే మండలం - అదే సబ్జెక్టు చేస్తారు తరువాత అదే మండలం - ఇతర సబ్జెక్టు చేస్తారు. అ తరువాత పక్క మండలం అదే సబ్జెక్టు

చేస్తారు తరువాత పక్క మండలం - ఇతర సబ్జెక్టు చేస్తారు.ఇంకా ఉపాద్యాయులు మిగిలి ఉంటె అప్పుడు డివిజన్ లెవెల్ లో చేస్తారు . బ్లైండ్ మరియు వచ్చే ఏప్రిల్ లో రిటైర్ అయ్యే వారికీ మినహాయింపు ఉంటుంది . వచ్చే వారం నుండి వర్క్ అడ్జస్ట్మెంట్ ఆన్లైన్ లో స్టార్ట్ చేస్తారు

## స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు :

షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరగాలి ఎదైనా సమస్యాత్మక అంశాలు ఉంటె వెంటనే జిల్లా కార్యాలయమునకు తెలియజేయాలి . సంబదిత SHO తో మాట్లాడాలి .

## స్టేట్ అవార్డ్స్ :

గతం లో ఇచినట్లు గా కాకుండా మూడు రకాల కేటగిరి లలో రాష్ట్ర ఉత్తమ ఉపాద్యాయ అవార్డులు ఇస్తారు . 1 .State Awards 2. National Foundation for Teachers Welfare Awards 3. Recommended by Fellow Teacher ప్రతి జిల్లా నుండి మూడవ కేటగిరి అయిన Recommended by Fellow Teacher అవార్డు కు ముగ్గురు ఉపాధ్యాయులను జిల్లా నుండి నామి నెట్ చేస్తారు . ఈ నెల 5 వ తేదీ అప్లై చేసుకోవడానికి ఆఖరి తేదీ .

## SSC ఎగ్జామ్స్ :

పదవతరగతి పరీక్షా కేంద్రాలు అవసరం అయితే మార్పు చేయవచ్చు . సి కేటగిరి సెంటర్స్ తగ్గించాలి . బ్లూ ప్రింట్ వెబ్ సైట్ లో ఉంది దానిని డౌన్లోడ్ చేసుకోవచ్చు దానికి ప్రకారం పిల్లలలను పరీక్షలకు సిద్ధం చేయాలి . నామినోల్ రోల్ ను ఇప్పటినిండె రెడీ చేసుకుంటే తప్పులు జరగ కుండా ఉంటుంది . ఓల్డ్ స్టూడెంట్స్ కు ఓల్డ్ సిలబస్ లోనే పరీక్ష ఉంటుంది

## కొత్త స్కూల్స్ ఓపెనింగ్ పర్మిషన్ /renewals :

MEO / DyEO / DEO స్టేజిలందు మూడురోజుల కంటే ఎక్కువ ఉండకూడదు . రెకమండేషన్స్ క్లియర్ గా ఉండాలి

**<u>N T బుక్స్</u>** <u>:</u> ఇంకా ఏదయినా requirement ఉంటె అర్జెంటు గా ఇండెంట్ పెట్టాలి

**<u>NOC - వీసా</u>** <u>:</u> ఎవరైనా ప్రధానోపాధ్యాయులు / ఉపాధ్యాయులు లాంగ్ లీవ్ పెట్టి ఇతర దేశాలు వెళితే వారి స్తానం లో ఇంచార్జి గా ఎవరిని పెట్టారో వారి వివరాలు అప్లికేషన్ లో ఇవ్వాలి

## <u>స్కూల్ కాంప్లెక్స్ లు :</u>

స్కూల్ కాంప్లెక్స్ లు సమీక్షించాలి మండలానికి 4 లేదా 5 స్కూల్ కాంప్లెక్స్ లు ఉండాలి , అన్ని స్కూల్ కాంప్లెక్స్ లలో సుమారుగా సమాన జనాభా , సమాన స్కూల్స్ ఉండే టట్లు చూడాలి . తప్పనిసరిగా ఉన్నత పాఠశాల మాత్రమే కాంప్లెక్స్ పాఠశాల గా ఉండాలి . మౌలిక వసతులు, ప్లే గ్రౌండ్ మరియు ట్రాన్స్పోర్టేషన్ కి వీలుగా ఉండాలి . MEO - స్కూల్ కాంప్లెక్స్ HM - స్కూల్స్ ఈ విధముగా వర్క్ ఫ్లో ఉండాలి . డెలిగేషన్ అఫ్ పవర్స్ ను స్కూల్ కాంప్లెక్స్ HM లకు ఇవ్వడానికి అధ్యయనం జరుగుతుంది

## <u>విద్యా మిత్ర :</u>

స్టూడెంట్స్ కిట్స్ ఇప్పటికే పంపిణి చేయబడ్డాయి . షూ సైజు లు చాలక పోతే మండల మేళా , జిల్లా మేళా నిర్వహించి మార్చుకోవాలి . అప్పటికి ఇంకా అవసరం ఉంటె స్టేట్ కి తెలియజేయాలి .

**<u>ఒకేషనల్ ఎడ్యుకేషన్ :</u>** కేజీబీవీ లు మరియు PMSHRI స్కూల్స్ నందు ఒకేషనల్ ఎడ్యుకేషన్ బాగా జరిగే విధంగా చూడవలెను

**TaRL :** 3 నుండి 5 వతరగత లకు అన్ని స్కూల్స్ లో జరిపించవలెను

**లిప్ (LIP ) :** అన్ని ఉన్నత పాఠశాలల లో జరగాలి

**PAL :** జిల్లాలో ఉన్న 5 ల్యాబ్ లలో ట్యాబు లద్వారా బోధన జరగాలి

**టీచ్ టూల్ :** టీచ్ టూల్ Observations ను అందరు observers చేయాలి

**లైబ్రరీ బుక్స్ :** అన్ని స్కూల్స్ కు లైబ్రరీ బుక్స్ పంపిణీ చేయబడ్డాయి . వాటిని బీరువాలలో దాయకుండా పిల్లలకు చదవాడినికి ఇవ్వాలి

**స్కూల్ గ్రాంట్స్ :** అన్ని పాఠశాల లకు ఇస్తారు . దానికి సంబంధించి నాడు నేడు లా ఒక app ఇస్తారు దాని లో బిల్స్ అప్లోడ్ చేయాలి

**OoSC :** బడి బయట పిల్లల వివరాలు ఖచ్చితముగా ఉండాలి . జిల్లాకు 4 seasonal హాస్టల్ ఇచ్చారు . వాటిలో పిల్లలలను జాయిన్ చేయాలి

**రవాణా చార్జీలు :** 1km పరిధిలో ప్రాధమిక పాఠశాల , 3km పరిధిలో ప్రాథమికోన్నత పాఠశాల మరియు 5km పరిధి లో ఉన్నత పాఠశాల అందు బాటు లేనటువంటి పిల్లలు కు నెలకు రూ . 600/- లు చొప్పున 10 నెలలకు 6000/- ఇస్తారు

**IERPS :** వీళ్ళు చేసిన ప్రత్యేక అవసరాల గల పిల్లల సర్వే లో ఉన్న పిల్లలు UDISE లో ఉన్న పిల్లలకు తేడా ఉంది దానిని సవరించాలి

## PM పోషణ = గోరుముద్ద :

మధ్యాహ్న భోజన పథకం సక్రమం గా జరగాలి . న్యూట్రిషన్ గార్డెన్ అన్ని పాఠశాలల్లో ఏర్పాటు చేయాలి . హ్యాండ్ వాష్ ను ఏర్పాటు చేయాలి . హ్యాండ్ వాష్ పోస్టర్ ను పిల్లలు చేతులు కడుగు ప్రదేశం లో అతికించాలి .

**De Warming డే :** ఆగష్టు 7 న అన్ని పాఠశాలలో De Warming డే నిర్వహించాలి

## CBSE స్కూల్స్ :

జిల్లాలో ఉన్న 40 CBSE స్కూల్స్ లో 10 ఆగష్టు నుండి Formative Assessment ట్యాబు ల సహాయం తో CBSE Pattern లో పెట్టాలి . దానికి ట్యాబు లు రెడీ చెయ్యాలి . పరీక్షలు చాలా స్ట్రిక్ట్ గా నిర్వహించాలి

**అకాడమిక్ క్యాలండర్ :** ఇప్పటికే విడుదల చేసిన అకాడమిక్ క్యాలండర్ ను తప్పని సరిగా ఫాలో అవ్వాలి . పాఠశాలల్లో మొదటి పిరియడ్ ను సంసిద్ధత కార్యక్రమాలకు మరియు చివరి పిరియడ్ ను వెనుక బడిన పిల్లలకు బ్రిడ్జి కోర్స్ ను నిర్వహించాలి

**స్ట్రిక్ట్ టీచర్స్ :** ప్రతి DyEO పరిధి నుండి 20 మంది స్ట్రిక్ట్ టీచర్స్ ను సెలెక్ట్ చేసి జిల్లా కార్యాలయం నకు ఆ జాబితా పంపించాలి

## UDISE + :

గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పిల్లలు చాలా తరగతు లందు తక్కువుగా వున్నారు . కావున వారు ఏ స్కూల్ లో చేరారో వెరిఫై చెయ్యాలి . బౌతికంగా ఉన్న పిల్లలు UDISE + లో ఉన్న

పిల్లలలు సమానంగా ఉండాలి . చాలా ప్రైవేట్ స్కూల్స్ నందు చాలా తేడా ఉన్నది.

**<u>అటెండన్స్ :</u>** ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల హాజరు నమోదు 100 కి 100 శాతం జరగాలి . కొన్ని స్కూల్స్ రిపీటెడ్ గా హాజరు వేయటం లేదు వాటి పై చర్యలు తీసుకోవాలి

**<u>మన బడి - మన భవిష్యత్తు :</u>** తక్కువ డబ్బులతో పని పూర్తి చేయగల పాఠశాలల పై దృష్టి పెట్టి వాటిని పూర్తి చేయాలి